ఝాన్సీరాణికి డాక్టరేట్

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగరంలోని సీఐటీయు పురానికి చెందిన మల్లాపురం ఝాన్సీ రాణి అనంతపురం జెఎన్‌టియు నుంచి ఫార్మాస్యుటికల్ సైన్స్‌లో పిహెచ్‌డి డాక్టరేట్ పొందారు. యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగాధిపతి కె.బి.చంద్రశేఖర్ నేతృత్వంలో స్క్రీనింగ్ ఎవల్యూషన్ ఆఫ్ సెలెక్టెడ్ హెర్బల్ ప్లాంట్స్ అనే అంశంపై పరిశోధనకు గాను పిహెచ్‌డి పట్టా పొందారు. వృత్తిరీత్యా ఆమె భర్త నిత్య పూజయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నందలూరు మండలంలో పనిచేస్తున్నారు. కుమారుడు కృష్ణ చైతన్య అగ్రికల్చరల్ సైన్స్‌లో పిహెచ్‌డి చేస్తుండటం విశేషం. కుమార్తె లక్షిత సైతం అగ్రికల్చరల్ బిఎస్‌సి చదువుతోంది. చిన్న కుమార్తె బాహుల్య ఆర్ తరగతి చదువుతోంది. 52 సంవత్సరాల వయసులో ఝాన్సీ రాణి డాక్టరేట్ పొందడం పట్ల ఆమె కృషిని అందరూ అభినందిస్తున్నారు. మధ్యలోనే చదువు మానేసిన ఎంతోమందికి ఈమె ఆదర్శప్రాయంగా నిలిచారు.

సాగునీటి ప్రాజెక్టు పనుల్లో కదలిక

- రూ.750 కోట్లతో ప్రతిపాదనలు
- ఏడు రకాల అభివృద్ధి పనులకు ప్రాధాన్యత
- 2025 మార్చిలోపు పూర్తికి కసరత్తు
- రూ.150 కోట్లతో కడపకు తాగునీటి సరఫరా

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలో ముగింపు దశలో నిలిచిన సాగునీటి ప్రాజెక్టు పనులు ఆచరణ రూపం తీసుకోనున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం స్పెషల్ అసిస్టెంట్ ఫర్ స్టేట్స్ కేపిటల్ ఇన్వెస్టిమెంట్ పేరుతో రాష్ట్రానికి రూ.2,226 కోట్ల నిధులను విడుదల చేసింది. జిల్లాలోని ముగింపు దశకు చేరుకున్న ఏడు సాగునీటి ప్రాజెక్టు పనులకు కేటాయించనుంది. జిల్లా సాగునీటి పారుదలశాఖ ఇంజినీరింగ్ యంత్రాంగం రూ.750 కోట్లతో ప్రాజెక్టు పనులకు ప్రతిపాదనలు అందజేసింది. ఇందులో రూ.150 కోట్ల కడప నగరం సమీపంలోని లింగంపల్లి వాటర్ వర్క్స్ దగ్గర నుంచి తాగునీటి సరఫరా పథకానికి రూపకల్పన చేసింది. రూ.150 కోట్లతో మొగమేరు అక్విడక్ట్ పనులకు చేపట్టనుంది. వీటితోపాటు మరో రూ.150 కోట్లతో వెలిగల్లు డిస్ట్రిబ్యూటరీస్, కుడి, ఎడమ కాల్వల పనులకు ప్రతిపాదనలు చేసింది. తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలోని రూ.150 కోట్లతో బ్రహ్మసాగర్ రిజర్వాయర్ లీకేజీ, గేట్లు తదతర మరమ్మతులు, రూ.100 కోట్ల మైలవరం రిజర్వాయర్ ఆనకట్ట, స్పిల్‌వే గేట్ల, సర్వరాయసాగర్ లీకేజీ మరమ్మతులు, చేపట్టనుంది. వీటిని 2025 మార్చి నెలాఖరులోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే జిల్లా నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ యంత్రాంగం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనుంది.

అధ్వానంగా ఉన్న మైలవరం జలాశయంపై ఉన్న రోడ్డు

రాయచోటిలో దారుణం

- గ్యాస్‌తో నిప్పంటించుకుని కుటుంబం ఆత్మహత్య
- తల్లి, ఇద్దరు చిన్నారుల సజీవ దహనం
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మంత్రి

రమాదేవి, ఆమె పిల్లల (ఫైల్ ఫొటో), సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రాయచోటి పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. శనివారం కొత్తపేటలోని తొగటవీధిలో నివాసం ఉంటున్న ఎర్రగుడి రమాదేవి(35) అనే వివాహిత తన ఇద్దరు పిల్లలు ప్రభు మనోహర్(7), మన్విత(5)లతో కలసి వంట గ్యాస్‌కు నిప్పు అంటించి ఆత్మహత్య చేసుకుంది. ఈ ప్రమాదంలో రమాదేవితో సహా తన ఇద్దరు పిల్లలు అగ్నికి ఆహుతై సజీవ దహనమయ్యారు. నివాసంలో నుంచి దట్టమైన పొగలు బయటికి రావడంతో చుట్టుపక్కల ఉన్నవారు అక్కడ చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ విషయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అర్బన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ నరసింహారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి జరిగిన సంఘటనపై చుట్టుపక్కల ఉన్న స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నివాసంలో ఉన్న వంట గ్యాస్‌కు నిప్పు అంటించి తన బిడ్డలతో కలిసి రమాదేవి అనే మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. రమాదేవి భర్త రాజా జీవనోపాధి కోసం మూడేళ్ల క్రితం కువైట్‌కు వెళ్లినట్లు తెలిసింది. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి జరిగిన సంఘటనపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదానికి గల కారణాలను త్వరితగతిన గుర్తించాలని మంత్రి పోలీసు అధికారులను ఆదేశించారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దాడిచేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : పులివెందుల విద్యుత్ ఉద్యోగులపై దాడిచేసిన ఎస్ఐ అనిల్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగి జెఎల్‌ఎం గురు, పోల్ టు పోల్ విధులు నిర్వహిస్తున్న షఫీ వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని చెప్పారు. మరమ్మతులు చేస్తున్నామని విద్యుత్ ఉద్యోగులు చెప్పినా వినకుండా రక్తగాయాలయ్యే విధంగా కొట్టిన ఎస్ఐని తక్షణం సస్పెండ్ చేసి విఆర్ పంపాలని డిమాండ్ చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులకే దిక్కు లేకపోతే సామాన్య ప్రజలకు మీరు ఏమి రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. అర్ధరాత్రి విద్యుత్ ఉద్యోగులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఎస్ఐపై కేసు నమోదు చేసి విచారణ జరిపించే విద్యుత్ ఉద్యోగునికి న్యాయం చేయాలని కోరారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని చేస్తామని హెచ్చరించారు. ఎస్‌పి స్పందించి ఎస్ఐని విఆర్‌కు పంపారన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

పోరుబాట!

ప్రజా'దృష్టి'

జిల్లాలో జూనియర్ డాక్టర్ల సమ్మె ఉధృతరూపం దాల్చింది. ఉమ్మడి కడప జిల్లాలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, ప్రొద్దుటూరు, పులివెందుల, రాయచోటి ఏరియా ఆస్పత్రులు, 72 పిహెచ్‌సిలు, 16 సిహెచ్‌సిలు ఉన్నాయి. వీటిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు తమ భద్రతను కాపాడాలనే పేరుతో నల్లరంగు రిబ్బన్ ధరించి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. దేశంలోని పశ్చిమబెంగాల్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న అత్యాచార ఘటనలకు నిరసనగా జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నిరసన కార్యక్రమాల్ని తీసుకుంది. వైద్యుల భద్రతను కాపాడాలనే ప్లకార్డుల ద్వారా నినాదాలు చేస్తోంది. పెద్దఎత్తున ర్యాలీలు, ధర్నాలు చేస్తోంది. అత్యవసర వైద్యసేవలను మినహాయించింది. సాధారణ వైద్య సేవలను నిలిపేసింది. జూడాల పోరాటానికి మద్దతుగా ప్రజాప్రతినిధులు హాజరవుతుండడంగమనార్హం. రోజురోజుకూ జూడాల పోరు తీవ్రతను పెంచుతోంది. విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురా లిపై జరిగిన అత్యాచారాల్ని ఖండించాల్సిందే. ఎటువంటి శషభిషల కు అవకాశం లేదు. జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘటన మరవ ముందే ఉత్తరాఖండ్‌లో నర్సుపై మరో అత్యాచారం చోటు చేసుకోవడం పుండు మీద కారం చల్లిన చందంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో జూడాల సమ్మె తీవ్ర రూపం దాల్చింది. దేశంలో అంతంతమాత్రమే వైద్య సేవలు అందుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా స్పందించాల్సిన అవసరం ఉరుముతోంది. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి 500 మంది నుంచి 700 మంది మందికి ఒక వైద్యుని చొప్పున వైద్యసేవలు అందుతున్న సంగతి తెలిసిందే. భారతదేశంలో ప్రతి 1,500 మంది నుంచి 1,750 మందికి ఒకరు చొప్పున వైద్యసేవలు అందుతున్న పరిస్థితి నెలకొంది. గణాంకాల ఆధారంగా దేశంలో వైద్యసేవల పరిస్థితి తీవ్రతకు అద్ధం పడుతోంది. నర్సుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేలేదు. అరకొర వైద్యసేవలు అందుతున్న పరిస్థితుల్లో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సత్వరమే స్పందించాలి. వైద్య సేవలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలి. వైద్యసేవల బలోపేతం చేయడానికి అడ్డంకిగా మారిన సమస్యల పరిష్కారంపై సమష్టిగా దృష్టి సారించాలి. అనాగరిక ఘటనలకు పాల్పడిన నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా సత్వరమే తీర్పులొచ్చి శిక్ష పడేలా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో పేదలకు అందాల్సిన వైద్యసేవలకు అంతరాయం ఏర్పడితే పరిస్థితేమిటో ఆలోచించాలి. సామాన్య రోగుల పరిస్థితి ఆందోళనకరంగా మారనుంది. ఇటువంటి ఘటనలు సామాన్యుల ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపించే అవకాశం ఉంది. రోగులు ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం ద్వారా అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. ఫలితంగా సామాజిక ఆర్థిక ఆరోగ్యం ఆందోళనకర స్థాయికి చేరుకునే ప్రమాదం ఉంది. సమాజం జీవన ప్రమాణాలు దెబ్బతినే ప్రభావం ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్ : సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కానారేన్స్ హాలులో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్‌లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సిసి నంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతనంగా అమలులోకొచ్చిన బిఎన్‌ఎస్‌ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్టు ట్రయల్ సందర్భంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కూడా సమర్థవంతంగా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎఎస్‌పి (అడ్మిన్) లోసారి సుధాకర్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జి సిఐ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, డిసిఆర్‌బి సిఐలు డి.భాస్కర్ రెడ్డి, సయ్యద్ హాషం, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎఫ్‌ఎయూలో వరల్డ్ ఫొటో గ్రఫీడే వేడుకలు

ప్రజాశక్తి-కడప అర్బన్ : కడప నగరంలోని డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యునివర్సిటీలో ఈ నెల 19 నుంచి 22 వ తేదీ వరకు వరల్డ్ ఫొటో గ్రఫీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు యునివర్సిటీ ఫొటో గ్రఫీ కో-ఆర్డి నేటర్ డాక్టర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిధి గా ఇన్‌ఛార్జి విసి ఆచార్య జి.విశ్వనాధ కుమార్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఎన్.రాజేష్ కుమార్‌రెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని కళాశా లల విద్యార్థులు, నగర ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'సిఆర్‌ఐ సుబ్బారెడ్డి సేవలు మరువలేనివి'

ప్రజాశక్తి-కడప సిటీ : బిసి నాయకులు సిఆర్‌ఐ సుబ్బారెడ్డికి పలువురు బిసి సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఆయన తొమ్మిదవ వర్ధంతి పురస్కరించుకొని సిఆర్‌ఐ కుటుంబ సభ్యులు, బిసి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సిఆర్‌ఐ తనయుడు సిఆర్‌ఐ సునీల్ జయంత్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు మాట్లాడుతూ సమాజంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన సిఆర్‌ఐ సుబ్బారెడ్డిని నిత్యం ప్రజలు గుర్తుంచుకొంటారని కొనియాడారు. సిఆర్‌ఐ సేవా స్ఫూర్తిని ఆయన తనయులు కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగమూర్తి, కళ్యా సుధాకర్, పస్తం అంజి, సుబ్బరాయుడు పట్టుకోగల పవన్, పట్టు పోగుల సుబ్బారావు, సిఆర్‌ఐ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సిఆర్‌ఐ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీయకండి

- జిల్లా వ్యాప్తంగా వైద్యుల నిరసన ర్యాలీలు
- అత్యవసరం మినహా అన్ని వైద్య సేవలు నిలిపివేత
- కడపలో ఎమ్మెల్యే, ఐద్వా నాయకుల మద్దతు

కడప : రిమ్స్‌లో నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు, వైద్యులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కోల్‌కత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి పూట విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్‌పై చోటు చేసుకున్న అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపుమేరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం ఆరు గంటల వరకు ప్రభుత్వ, ప్రయివేట్ వైద్యులు తమ వైద్య సేవలను నిలిపివేశారు. నిందితుడిన కఠినంగా శిక్షించాలంటూ ఆసుపత్రుల వద్ద తమ నిరసనలను తెలియజేశారు. కడప ప్రభుత్వ వైద్యశాల ఎదుట వైద్యులతో పాటు, జూడాలు తమ ఆందోళనలో కొనసాగించారు. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ అవ్వారు అర్జున్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఫరూక్ మాట్లాడుతూ నిందితుడికి శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. **డాక్టర్ల ఆందోళనకు ఐద్వా, ఎమ్మెల్యే మాధవి మద్దతు :** కడప రిమ్స్ అసువత్రి వద్ద డాక్టర్లు చేస్తున్న ఆందోళనకు ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మ, కడప ఎమ్మెల్యే మాధవి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోల్‌కత్తాలో మహిళా డాక్టర్‌ను హత్య చేసిన దొషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశం మొత్తం విచారించాల్సిన సంఘటన చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు బయటకు వెళ్ళితే రక్షణ లేని పరిస్థితి నెలకుని పేర్కొన్నారు. చట్టాలు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. కడపలో మహిళలకు రక్షణగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, డాక్టర్లు పాల్గొన్నారు. **ఫాతిమాలో వైద్య విద్యార్థులు, వైద్యులు ఆందోళన:** వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేయడం దారుణమని ఫాతిమా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైల రేఖ అన్నారు. ఫాతిమా మెడికల్ కాలేజీలో వైద్యులు, వైద్య విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ డ్యూటీలో విశ్రాంతి తీసుకుంటున్న మహిళా వైద్య రాలిపై డ్యూటీ వేసే కాటేసిన మానవ మృగాన్ని శిక్షించాలని కోరారు. కార్యక్ర మంలో వైద్యులు, మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు. **చెన్నూరు:** ప్రాణం పోసే డాక్టర్లపై అత్యంత పాశవికంగా అత్యా చారం చేసి ప్రాణం తీయడం దారుణమని అలాంటి వారిని కఠినంగా శిక్షిం చాలని చెన్నూరు పిహెచ్‌సి, సిహెచ్‌సి వైద్యులు, వైద్య సిబ్బంది మానవహారం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బి.చెన్నారెడ్డి, డాక్టర్లు వంశీ కృష్ణ, సాగర కుమారి, హరీష్, శివ శంకర్, శిరీష, ఇర్షాద్, ప్రశాంతి, వజీహా, పిహెచ్‌సి, సిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **బద్వేలు :** ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణంలోని వైద్యులు, వైద్య సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు బద్వేల్ గురు మూర్తి, ఎస్.ఎ.సత్తార్, ఎస్.అన్వర్ భాష, నానబాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల:** వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య ఉదంతంపై ఎర్రగుంట్ల ప్రభుత్వ డాక్టర్లు శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ జ్యోష్న, డాక్టర్ ప్రియాంక, సిబ్బంది శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అర్బన్ పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది. కార్యక్రమంలో సిహెచ్‌ఒలు, ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు ఓబులేసు, లక్ష్మీదేవి, ఎంపిహెచ్‌ఒ రవిశంకర్ రాజు పాల్గొన్నారు. **చాపాడు:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచార, హత్యకు గురైన సంఘటనలో దోషిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన చాపాడులో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. చాపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు చేబూని దోషిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీవాణి, డాక్టర్లు ఓబులేసు, కావ్య మాధురి, ఆరోగ్య విస్తరణ అధికారి రాఘవయ్య, సిహెచ్‌ఒ మహదేవ యాదవ్, సూపర్వైజర్లు సరస్వతి, బాబుల్ రెడ్డి, పర్యవేక్షకులు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** కోల్‌కతాలోని ఆర్‌జెకెఆర్ మెడికల్ కళాశాలలో విద్యార్థి మోంబితా అత్యాచారానికి గురై హత్య చేయబడిన సంఘటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా పులివెందుల డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల వైద్యులు, సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసనతో సంఘీభావం తెలిపారు. **చక్రాయపేట :** కోల్‌కత్తా ప్రభుత్వ వైద్య కళాశా లలో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా సురభి గ్రామం నాగలగట్టుపల్లె పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.శివ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు, వైద్య సిబ్బం ది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌కుమార్, వైద్యాధికారులు శివప్రసాద్, రెడ్డన్న, పిహెచ్‌ఎన్ లక్ష్మీదేవి, సూపర్‌వైజర్ శాంతమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ శేఖర్, హెల్త్ మేల్ అసిస్టెంట్ వెంకయ్య, వైద్య సిబ్బంది, ఆశాలు, ఉపాధ్యా యులు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** పశ్చిమ బెంగాల్‌లో మహిళా జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం ఘటనపై ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కలివెల రాజశేఖర్, డాక్టర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేదనేదానికి నిదర్శనమిదేనని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోమిరెడ్డిపల్లి అరవింద్, వైద్య సిబ్బంది భాస్కర్, ప్రేమ, జ్యోష్న, సుశీలమ్మ పాల్గొన్నారు. **ముద్దనూరు :** కోల్‌కతాలోని ఆర్‌జికెఎఆర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని పిహెచ్‌సి వైద్యులు కరిష్మా, శ్రీకాంత్ డిమాండ్ చేశారు. డాక్టర్ హత్యకు నిరసనగా శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పిహెచ్‌సి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, సూపర్‌వైజర్ శోభా కుమారి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జమ్మలమడుగు రూరల్ : వైద్య విద్యార్థి హత్యాచార ఘటనలో దిగ్భ్రాంతిగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

కడప : వైద్యులకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే మాధవి, సుబ్బమ్మ

చాపాడు : పిహెచ్‌సి వద్ద నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

కడప : ఫాతిమా మెడికల్ కళాశాలలో నిరసన తెలుపుతున్న వైద్యులు

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు : జెసి

ప్రజాశక్తి-కడప

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకుని, వాటి లక్ష్యాలను సాధించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పనపై జిల్లా అధికారులతో నిర్వహించిన ఒక్క వర్క్‌షాపులో జెసి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒకరోజు పాటు జరగనున్న ఈ వర్క్‌షాపులో 45 శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటికి అమలు చేయడానికి ఐడియాస్‌తో యాక్షన్ ప్లాన్ రూపొందించి సెప్టెంబర్ 15 సబ్మిట్ చేయాలన్నారు. పేదరిక నిర్మూలన, సోషల్ అండ్ ఫిజికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, జీవన ప్రమాణాలు పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి రూ.59,472 కోట్ల నుంచి రూ.కోట్ల1,19,620 మేరకు పెరిగేలా అభివృద్ధి వ్యూహాలను రచించాలన్నారు. తలసరి ఆదాయం రూ.2,40447 నుంచి రూ.4,83,624కు పెంచేలా కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ రంగంలో 34.64 శాతం పారిశ్రామిక రంగంలో 26.73 శాతం సేవారంగంలో 38.63 శాతం వాటా ఉందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తం స్థూల రాష్ట్ర ఆదాయంలో జిల్లా సుమారు నాలుగు శాతం సహకారం అందించిందని, భవిష్యత్తులో ఐదు శాతం అంతకంటే ఎక్కువ సహకారం అందించేందుకు ప్రతి శాఖ కృషి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం అయినందున జిల్లాలో రైతులు పండించే పంటలను మార్కెటింగ్ చేసే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో అరటి పంట ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందువలన వాటిని జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసి ఆదాయం పెంచే విధంగా ఆలోచించాలన్నారు.పశు సంవర్ధక శాఖ సంబంధించి పాడి పరిశ్రమ అభివృద్ధి, పాల ఉత్పత్తుల తయారీ, పొట్టేళ్ల పెంపకం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాను పారిశ్రామిక రంగంలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలన్నారు. సున్నపురాయి యురేనియం వంటి విలువైన ఖనిజాలు సమృద్ధిగా ఉన్నందున మైనింగ్, సంబంధిత పరిశ్రమలను విస్తరించడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో సిమెంట్, టెక్స్‌టైల్ పంచదార వంటి పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలను కల్పించి ఆర్థిక స్థిరత్వానికి తోడ్పాటునందించాలన్నారు. జిల్లాలో గండికోట, సిద్ధవటం కోట, ఒంటిమిట్ట పుష్పగిరి దేవాలయాలు వంటి చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాలలో మరిన్ని మౌలిక వసతులు కల్పించి ఆదాయ వనరులు సృష్టించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ వెంకట్రావు, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, డిఎంహెచ్‌ఒ నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి, డిపిఒ ప్రభాకర్, జిల్లా విద్యాధికారి అనురాధ, మెప్మా పీడీ సురేష్, ఎన్ఐసి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి అదితి సింగ్

బద్వేలు పట్టణ నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - బద్వేలు

పట్టణంలో నానబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గానుగపెంట హనుమంతరావు అధ్యక్షతన పట్టణ మేధావులు సమావేశమై బద్వేలు పట్టణంలోని ప్రజల మౌలిక సదుపాయాలను గురించి చర్చించి, నూతన బద్వేలు అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఆమోదించి ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా నానబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా బద్వేల్ గురుమూర్తి, గౌరవాధ్యక్షులుగా గానుగపెంట హనుమంతరావు సలహాదారుగా షేక్ మహబూబ్ సాహెబ్, అసోషియేట్ అధ్యక్షులుగా పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులుగా కె .వి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాసుల్‌రెడ్డి, ఎస్.అబ్దుల్‌సత్తార్, సంయుక్త కార్యదర్శులుగా మారెళ్ళ శ్రీనివాసులు, యూత్ కన్వీనర్‌గా పి.వి సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.సురేంద్ర, లీగల్ అడ్వైజర్‌గా మురళి, మీడియా ఇన్‌ఛార్జిగా సి.వెంకట సుబ్బయ్య, కార్యవర్గ సభ్యులుగా బి.సి బాలయ్య, కె.బి రసూల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందరగా హనుమంతరావు మాట్లాడుతూ బద్వేలు పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలన్నీ సమకూరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్న, రమణయ్య పాల్గొన్నారు.

19న కొండపేటలో బలరామ పూర్ణిమ

ప్రజాశక్తి-చెన్నూరు

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) కొండపేటలో వెలసిన ఇస్కాన్ భజన కుటీరం భక్తులు నిర్వాహకులు వారి సహకారంతో ఈ నెల 19వ తేదీన బలరామ పూర్ణిమ మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఇస్కాన్ భక్తులు నిర్వాహకులు ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప, మైదుకూరు, కమలాపురం, వివిధ ప్రాంతాల నుంచి ఇస్కాన్ భక్తులు తరలి రానున్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని కొండపేట గ్రామంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ ఇండ్ల ఓబులేసు, వైస్ చైర్మన్ లక్ష్మీ తిరుపతమ్మలను స్థానిక సర్పంచ్ జయన్న, ఎంపిటిసి నారాయణరెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తీసుకొని పాఠశాలను విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లిపోతామని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ఎస్ఐ చిరంజీవి వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఎలాంటి ఘర్షణలకు చోటివ్వకుండా సజావుగా కొనసాగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న ఎవి రమణ

కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మైదుకూరు

కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఎవి రమణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో రైతు సేవా సమితి నాయకత్వంలో శనివారం రమణ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు ఇప్పటికే హైదరాబాదులో ఉందన్నారు. కృష్ణా నదికి ఎలాంటి సంబంధం లేని విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రాజకీయాలకతీతంగా రైతు సంఘాలు ఉద్యమించి అడ్డుకున్నాయన్నారు. ఈ ప్రభుత్వమైనా కర్నూలులో కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. రాయలసీమ అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్యమంత్రిని ఒప్పించి కర్నూలులో కార్యాలయాన్ని ఏర్పాటు చేయించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సేవా సమితి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్, రాజా, సమితి సభ్యులు నాగరాజు, పుష్ప రాజ్, అహ్మద్ పాల్గొన్నారు.

ఎస్ఎంసి చైర్మన్‌గా జంగం దస్తగిరి

ప్రజాశక్తి - చాపాడు

ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న దస్తగిరి

టిఒ పల్లె పంచాయతీ రేపల్లె ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను శనివారం నిర్వహించారు. గత 8న మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ఎన్నికలు పూర్తికాగా, రేపల్లె గ్రామంలో మాత్రం కోరం లేకపోవడంతో ఎన్నిక వాయిదా వేశారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌గా జంగం దస్తగిరి, వైస్ చైర్మన్‌గా నాగలక్ష్మి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సర్పంచ్ మునీంద్ర, గ్రామ ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు లోకేశ్వరరెడ్డి, కోటయ్య, రాజారెడ్డి, మురళీ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణానికి చెందిన పోచంరెడ్డి సూర్య నారాయణరెడ్డికి శనివారం తన నివాసంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.ఐదు లక్షల చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి చికిత్స కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత అందించిందని రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు రాంగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

- బాధ్యతలు చేపట్టిన సిఐ మోహన్

ప్రజాశక్తి - ఖాజీపేట

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సిఐ మోహన్ తెలిపారు. ఖాజీపేట కొత్త సిఐగా మోహన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సిఐగా పనిచేసిన రామాంజులు బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా మంత్రాలయం వెళ్లారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల కట్టడికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని పేర్కొన్నారు. పలువురు నాయకులు, సిబ్బంది సిఐ మోహన్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

విద్యుదాఘాతంతో నాలుగు గేదెల మృతి

- రూ.2.50 లక్షలు నష్టం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని రుద్దిగుంట గ్రామానికి చెందిన నలుగురు పాడి రైతులకు సంబంధించి నాలుగు గేదెలు విద్యుదాఘాతంతో మృతి చెందాయి. బాధితుల కథనం మేరకు.. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వంక సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం కూలిపోయింది. దీంతో అటుగా వెళ్లిన నాలుగు గేదెలు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాయి. గ్రామానికి చెందిన విశ్వనాథ, గంగన్న, వెంకటరమణ, సంజీవుకు చెందిన గేదెలు సమీపంలోని వంకలోకి నీటి కోసం వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. నాలుగు గేదెల విలువ దాదాపు రూ.2.50లక్షలు అని బాధితులు వాపోయారు. విషయం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందించాలని పాడి రైతులు కోరుతున్నారు.

క్రైం కార్నర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్టు : సిఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

చిన్నచౌక్ పిఎస్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్, చిన్నచౌక్ పోలీసులు ఎస్‌పి వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కడప ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఎన్.సుధాకర్ పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ ఆధ్వర్యంలో గంజాయి విక్రయాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నచౌకు ఇన్‌ఛార్జి సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చిన్నచౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. నిందితులు మహేష్, మనోహర్‌ను వై జంక్షన్ పాత బైపాస్ రోడ్‌లో పట్టుకున్నామని పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, రూ.6,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నిందితులు, లారీ, జెసిబి యంత్రంతో పోలీసులు

యర్రగుంట్ల మండలం రామాంజనేయపురం గ్రామ సమీపాన పెన్నానదిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదుగురు వ్యక్తులను యర్రగుంట్ల అర్బన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ పి.నరేష్ బాబు మాట్లాడుతూ వారి వద్ద నుంచి ఒక జేసీబీ, ఒక లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇసుక అక్రమ రవాణా నేరమన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వడ్డీలేని రుణం.. చిరువ్యాపారుల జీవితాల్లో వెలుగు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

చిన్న చిల్లర కొట్టు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ పేదింటి యజమాని రూ.10వేలు అప్పు తెచ్చుకుంటే వడ్డీ వ్యాపారి రూ.1,500 పట్టుకొని రూ.8,500 వ్యాపారి చేతుల్లో పెడతాడు. అడిగిన (తీసుకున్న) రూ.10వేలు ఆ వడ్డీ వ్యాపారికి వంద పని దినాల్లో చెల్లించాలి. ఇరుకు ఇబ్బందిలేదుస్తే సరిగా అప్పు చెల్లించకపోతే వడ్డీలకు వడ్డీ వేసి ఆ వ్యాపారి ఆర్థికంగా ఎదుగుతున్నాడు. చిరువ్యాపారి ఇక్కట్లిక్కి శల్యమైపోతున్నాడు. ప్రొద్దుటూరులో వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలపై పత్రికల్లో పలు కథనాలు వెలువడ్డాయి. ఈ పరిస్థితుల్లో పేదల జీవితాల్లో 'ఖిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్' ఆశాకిరణమైంది. వడ్డీ లేకుండా కేవలం తీసుకున్న అసలు మాత్రమే చెల్లించాలనే నిబంధనతో కులమతాలకతీతంగా చిన్నచిన్న వ్యాపారస్తులకు ఆర్థికంగా అండనిస్తోంది. గత జనవరి 24న ప్రారంభించిన ఈ సహకార సొసైటీ నేటి వరకు 763 మంది రుణగ్రహీతలకు రూ.3కోట్ల 33లక్షలు ఆర్థికంగా సహాయమందించిందని మేనేజర్ మహమ్మద్ గౌస్ తెలిపారు. ఎలక్ట్రీషియన్లు, ఇడ్లీవడ అమ్ముకునేవారు, ఆటో కార్మికులు, సైకిల్ షాపు యజమానులు, పంచర్ వేసేవాళ్లు, టైలరింగ్ చేసేవాళ్లు, స్వర్ణ కార్మికులు ఇలా చిన్నచిన్న

ఖిద్మత్ సొసైటీ కార్యాలయం

వ్యాపారస్తులు కనిష్టంగా రూ.5వేలు నుంచి గరిష్టంగా రూ.ఒక లక్ష వరకు, రెండేళ్ల తర్వాత రూ.2లక్షల వరకు రుణం తీసుకొని ఫీల్డ్ క్యాషియర్ ద్వారా ప్రతిరోజు చెల్లింపులు చేస్తున్నారు. రూ.3లక్షల నుంచి రూ.4లక్షల వరకు రోజువారీ ఆర్థికలావాదేవీలు జరుగుతున్నాయన్నారు. జిల్లా మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు హుసేన్ అహ్మద్ మాట్లాడుతూ ఇస్లాం నిబంధనల మేరకు వడ్డీ ఇవ్వడం, పుచ్చుకోవడం దోషం, నేరమన్నారు. నిరుపేదల జీవితాల్లో ఆశాకిరణం కావాలనే ఉద్దేశంతో సొసైటీని జిల్లాలో మొదటిసారిగా స్థాపించామన్నారు. ఇలాంటి సొసైటీలు రాష్ట్రవ్యాప్తంగా 12 ఉన్నాయని తెలిపారు. గుంటూరు-1, గుంటూరు-2, మంగళగిరి, నంద్యాల, కర్నూలు, బనగానపల్లి, ప్రొద్దుటూరు, ఏలూరు, అనంతపురం, ఆదోని, విజయవాడ, మండపేట పట్టణాల్లో బ్రాంచిలున్నాయన్నారు. వీటిలో గుంటూరు-1లోని సొసైటీ రోజువారీగా రూ.5లక్షలు ఆర్థికలావాదేవీలతో ముందుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో 'ఖిద్మత్' పేరుతో, కర్నాటకలో 'కారుణ్య' పేరుతో, తెలంగాణాలో 'సేవ' పేరుతో ఈ సొసైటీ సేవలందిస్తోందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రధాన కార్యాలయ పర్యవేక్షణలో ఆయా రాష్ట్రాలలోని సొసైటీలు పని చేస్తున్నాయన్నారు. ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు షేక్ సలీం మాట్లాడుతూ పేద ప్రజలను జలగల్లా పీడిస్తున్న కార్పొరేషన్ వడ్డీల బారి నుంచి తప్పించేందుకని ఈ సొసైటీని స్థాపించామన్నారు. కష్టపడి సంపాదించిన సొమ్ము ఫైనాన్స్‌లకే సరిపోతోందనే చిరువ్యాపారస్తుల ఆవేదనలోంచి పుట్టిందే ఈ ఖిద్మత్ సొసైటీ అన్నారు. ఏదైన బ్యాంక్ ఏర్పాటైతే ప్రజల, ఖాతా దారుల ఆదరాభిమానాలు చూరగొంటూ ప్రతి ఏడాది ఒకటి, రెండింతలు వ్యాపారాభివృద్ధి చేసుకుంటూ పురోభివృద్ధి సాధించడం సహజం. కానీ వడ్డీలేకుండా పేదలకు రుణాలిచ్చే ఈ 'ఖిద్మత్' ప్రారంభించిన ఒకటిన్నర సంవత్సరంలోనే ఏడింతలు అభివృద్ధి సాధించిందంటే వడ్డీలేని ఆర్థిక లావాదేవీల గొప్పతనాన్ని పొగడక తప్పదు.

రుణభారం లేకుండా హాయిగా గడుస్తోంది

నేను గతంలో రూ.30వేలు అప్పు తీసుకున్నాను. అది తీర్చేసి మళ్లీ రూ.40వేలు తీసు కున్నాను. రోజువారీ ఆదాయంలో కొంత తీసి చెల్లిస్తున్నాను. ఇది భారం లేకుండా ఉంది. 'ఖిద్మత్' పేదల జీవితాల్లో వెలుగు నింపింది. **- హబీబుల్లా, టీ వ్యాపారం, పాతమార్కెట్**

4 సార్లు రుణం తీసుకున్నాను

నేను నాలుగు సార్లు అప్పు తీసుకుని ఆటో నడుపుకుంటున్నాను. రోజూ కొంత మొత్తం అప్పు తీరుస్తున్నాను. రుణం విషయంలో ఎలాంటి ఒడిదుడుకుల్లేవు. నిజంగా 'ఖిద్మత్'కు మొక్కాలి. భారం అనిపించలేదు.. కాబట్టే 3సార్లు అప్పు తీసుకున్నాను. **- చంద్రశేఖర్, ఆటో కార్మికుడు**

థ్యాంక్స్ టూ 'ఖిద్మత్'

నేను మైదుకూరు రోడ్డులో టీ షాపు నడుపు తున్నాను. 'ఖిద్మత్'లో అప్పు తీసుకున్నా కూడా భారం అనిపించలేదు. చెల్లింపులు సులభతరంగా ఉన్నాయి. ఇదే విధంగా కొనసాగితే సమాజంలో ఆర్థిక అసమానతలు ఉండవు. థ్యాంక్స్ టు 'ఖిద్మత్'. **- మహబూబ్ షరీఫ్, టీ, షాపు, మైదుకూరు రోడ్డు**

మెట్రోరైల్ ప్రాజెక్టులపై ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

విశాఖ, విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ప్రజలకు తెలపాలని ప్రధాని మోడీని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి పదేపదే అన్యాయం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 3 మెట్రోరైలు ప్రాజెక్టులు మంజూరు చేసిందని, అయితే ఎపికి మొండి చేయి చూపినట్లు విమర్శించారు. రూ.15,611 కోట్లతో 44.65 కిలోమీటర్ల పొడవుతో బెంగళూరు మెట్రో ప్రాజెక్టు, రూ.2,954 కోట్లతో 5.46 కిలోమీటర్ల పొడవుతో పూనే మెట్రో ప్రాజెక్టు, రూ.12,200 కోట్లతో 29 కిలోమీటర్ల పొడవుతో మహారాష్ట్రలోని టానే మెట్రోరైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు. విభజన చట్టం షెడ్యూల్ 13 ప్రకారం విశాఖపట్నం, విజయవాడలో మెట్రోరైలు ప్రాజెక్టులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రూ.12,727 కోట్ల అంచనాతో విశాఖ మెట్రో, రూ.6769 కోట్లతో విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పోయి నట్లు చెప్పారు. పదేళ్లయినా మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం, రాష్ట్రంలోని టిడిపి, వైసిపిల అసమర్థత, చేతగానితనం ఇందుకు కారణాలుగా ఆయన పేర్కొన్నారు. దక్షిణాదిలో మెట్రో రైలు లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం మనుగడ టిడిపిపై ఆధారపడి ఉందని, చంద్రబాబు చక్రం తిప్పుతాడని అందరూ భావించారని తెఇపారు. కానీ అది వట్టిదని తేలి పోయిందని విమర్శించారు. చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విశాఖ, విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టులను మంజూరు చేయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

గండి అంజన్న సన్నిధిలో కిక్కిరిసిన భక్తులు

గండిక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ప్రజాశక్తి - చక్రాయపేట

రాయలసీమలో పేరు ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా రెండో శనివారం జిల్లా నుంచే కాక అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి అంజన్నకు ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు ఆంజనేయ స్వామి మూలవిరాట్‌కు పూల అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ జె.వెంకటసుబ్బయ్య, దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అంజన్న దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాటు చేశారు. డీఎస్పీ మురళి నాయక్ ఆధ్వర్యంలో సిఐ సురేష్‌రెడ్డి, ఆర్కే వ్యాలీ, లింగాల, సింహాద్రిపురం, వేమల, వేంపల్లి ఎస్‌ఐలు రంగారావు, పెద్ద ఓబన్న, నాగ తులసి ప్రసాద్, ప్రవీణ్, తిరుపాల్ నాయక్, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గండి దేవస్థాన మాజీ చైర్మన్ వెంకటస్వామి, పోలీస్‌శాఖ సిబ్బంది, 108, 104, ఏఎన్ఎం నవనీత, ఆశ వర్కర్లు, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు తిథి భోజనం వడ్డిస్తున్న దాతలు

విద్యార్థులకు తిథి భోజనం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని సురభి గ్రామం నాగులగట్టుపల్లె గ్రామానికి చెందిన దాసరి శ్రీకర్ తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిథి భోజనం ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన దాసరి రామకృష్ణ దశరథ మహారాజు గుడి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాలుగేళ్ల నుంచి ప్రతి శనివారం అన్నదానం చేస్తున్నారు. ధర్మకర్త సోము రామసుబ్బయ్య దాతలకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సురభి గ్రామ ఉపసర్పంచ్ దాసరి ఆంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ కందుల శేఖర్, టిడిపి నాయకులు భాస్కర్, మల్లి, తారక, ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌కుమార్, దశరథ మహారాజు ట్రస్ట్ ఆధ్వర్యంలో నేరుసుపల్లె మాజీ సర్పంచ్ సుబ్బరామయ్య, సోము చిన్న సిద్దయ్య, సోము పెద్ద సిద్దయ్య, భక్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో దృష్టి లోపం నివారణ

- కంటి పరీక్షల వైద్య నిపుణులు సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పౌష్టికాహారంతోనే దృష్టిలోపం లేని సమాజం సాధ్యమవుతుందని కంటి పరీక్షల వైద్య నిపుణులు సుధాకర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలె బిసి బాలికల వసతిగృహంలో శనివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి చూపుపై అవగాహనా కార్యక్రమం నిర్వ హించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహం ప్రిన్సిపల్ హరిత మాట్లాడుతూ చదువుపై దృష్టి సారించాలంటే కంటి చూపు ప్రధానమన్నారు. కంటి సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఏఎన్ఎం సుజాత, ప్రేమలత, ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలి

ప్రజాశక్తి - మైదుకూరు

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ప్రజలు మట్టి వినాయకుడ్ని నెలకొల్పాలని రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మైదుకూరులో శనివారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు వినియోగిస్తే వాతావరణం, నీరు కలుషితం కాదని హితవు చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణం కలుషితమవుతుందన్నారు. పాడి పంటలు సైతం దెబ్బతింటాయని వివరించారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇఇ పి.శ్రీనివాసులు, ఎఇ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతర సభ్యులు రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎల్ఎంహెచ్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

- డిఎస్‌పి మురళి నాయక్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎవరైనా రెండుమూడు రోజులు ఇంటికి తాళాలు వేసి వేరే ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్‌స్టేషన్లో చెప్పి వెళ్లాలని డిఎస్‌పి మురళి నాయక్ పేర్కొన్నారు. ఇలా చేస్తే వారి ఇంటికి ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరా సిస్టం బిగిస్తామని తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని తెలిపారు. వాటిని నివారించేందుకే ఎల్‌హెచ్ఎంఎస్ ఏర్పాటు చేస్తా మన్నారు. తిరిగి మీరు ఊరు నుండి ఇంటికి వస్తానే పోలీస్ స్టేషన్లో చెప్పాల న్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో బార్లు, బ్రాందీ షాపుల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వ హించనున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించి రోడ్లపై తిరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు సహకరిస్తే దొంగలను తొందరగా పట్టుకునేందుకు వీలు ఉంటుందన్నారు.

నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వారాంతపు కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున పాఠశాల పులివెందుల వారి చిన్నారులచే క్లాసికల్, జానపద, వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అనాథ వృద్ధులను ఆదుకోవడం అందరి బాధ్యత

ప్రజాశక్తి - వేంపల్లె

అల్పాహారం అందిస్తున్న ఎన్.తులసిరెడ్డి

అనాథ వృద్ధులను ఆదుకోవడం అందరి బాధ్యత అని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రవిశంకర్‌కు చెందిన కవల పిల్లలు కేతన్, కేతన పుట్టినరోజు సందర్భంగా స్థానిక నాగమ్మనగర్‌లో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో శనివారం అల్పహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి అల్పహారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల ప్రేమాభిమానాలకు నోచుకోని అనాథలను ఆదుకోవడం ఒక గొప్ప అవకాశం అన్నారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని కేతన్, కేతనను ఆశీర్వాదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సుబ్రమణ్యం, అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, రామకృష్ణ, బాలం సుబ్బరాయుడు, వినయ్, వేమా నాగరాజా, మహబూబ్ బాషా, ఆరుశేర్ల సుబ్బరాయుడు, వేమయ్య పాల్గొన్నారు.

ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో తమ పాఠశాల నుంచి 5 మంది విద్యార్థులు పాల్గొనగా, నలుగురు విద్యార్థులు బహుమతులు పొందడం సంతోషంగా ఉందన్నారు. భానుశ్రీ, జాహ్నవి గంగ, తనుశ్రీ గంగ, ప్రనూష ప్రతిభ చూపడంతో ఎంపిడిఒ సంపతి దివిజా బహుమతులు ప్రదానం చేసినట్లు ఆయన వివరించారు.

ప్రయివేటు వ్యక్తి పంచాయతీ కార్యాలయంలో పెత్తనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గోపవరం గ్రామ పంచాయితీలో 15వ వార్డు మెంబర్ అయిన రమాదేవి మామ కొండయ్య పంచాయితీలో అధికారం చెలాయిస్తున్నాడని ఎపి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.బాల ఓబయ్య ఆరోపించారు. ఆ మేరకు శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండయ్య అనే వ్యక్తి తన కోడలు రమాదేవి ఉప సర్పంచ్ అని నేమ్ బోర్డు పెట్టుకున్నారని, ప్రస్తుతం రమాదేవి కేవలం వార్డు మెంబర్ మాత్రమేనని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడన్నారు. పంచాయితీ కార్యలయంలో ఆమె స్థానంలో కూర్చొని ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వారిని అవమానిస్తు వారి మనోభావాలు దెబ్బతినేలాల ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుత సర్పంచ్ ఎస్‌సి కులానికి చెందిన వ్యక్తి అని అతనిని నామామాత్రంగా మార్చి అధికారాన్ని ఇతనే చెలాయిస్తూ అధికారాన్ని దుర్వినియోగనికి పాల్పడుతున్నారని, ఇది తమ ఎస్‌సిల మనోభావలు దెబ్బతినేలా ఉందన్నారు.

వినతిపత్రమిస్తున్న ఎపి బహుజన సంక్షేమ సంఘం నాయకులు

విద్యుత్ మోటర్ వైర్ల చోరీతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని వెదురూరు, రాజుపాలెం, దువ్వూరు మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామం నుంచి మనేరాంపల్లె గ్రామం వరకు, మనేరాంపల్లె గ్రామం నుంచి గుడిపాడు గ్రామం వరకు, మనేరాంపల్లె గ్రామం నుంచి క్రీస్తు రాజపురం హైవే వరకు రోడ్డుకు ఇరు వైపులా ఉన్న రైతుల మోటర్ల వైర్లను దొంగలు కత్తిరించుకొని చోరీకి పాల్పడుతున్నారు. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న మోటర్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళుతున్నారని రైతులు వాపోతున్నారు. 35 నుంచి 40 వరకు మోటర్ వైర్లను కత్తిరించుకొని తీసుకు వెళ్లారు. దీంతో రైతులు భయాందోళనలకు గురవుతున్నారు. ఒక్కో మోటరుకు రూ.3వేల నుంచి రూ.4వేల ఖర్చు అవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No.1137/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Jayanagar Colony Branch, (Formerly known as Rayalaseema Grameena Bank), Kadapa City, YSR Dist.

...Plaintiff

Vs

Katika Khajapeer, S/o K.Rafiq, D.No.14/356, Nakash Street, YSR Dist, Kadapa.

...Defendant (1)

ప్రతివాది పరము కోర్టు నోటీసు

పైన తెలిపిన దావాలో వాది తనకు ప్రతివాది నుండి రావలసిన దావా మొత్తము గురించి ప్రతివాది పైన దాఖలు చేసిన పై దావాలో ప్రతివాదికి ఇంత వరకు కోర్టు సమన్లు ముట్టనందున రాజశ్రీ కోర్టువారు ప్రతివాది మహారాజశ్రీ కోర్టులో హాజరు గురించి దినపత్రికలో ప్రచురించవలెనని ఉత్తర్వులు పాలించియున్నారు. కావున పై దావాలో ప్రతివాది నవంబరు నెల 28వ తేదిన ఉదయము 10.30 గం.లకు వ్యక్తిగతంగా గాని, వకీలు ద్వారా గాని మహారాజశ్రీ కోర్టులో హాజరై వాది తనపైన వేసిన దావా గురించి ఏమైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకొనవచ్చును. లేనంతట ప్రతివాదిపై పరోక్షంగా కోర్టు వారు దావా తీర్మానం చేయుదురు.

కడప, తేది:17.08.2024

//కోర్టు ఉత్తర్వు ప్రకారం ప్రచురించడమైనది//

MOHAMMED ALI KHAN
B.A.,L.LB.,
వాదిపరం న్యాయవాది,
ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకి, జయనగర్ కాలనీ బ్రాంచి,
కడప. సెల్: 9848855036.

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT RAJAMAHENDRAVARAM, E.G. DISTRICT

M.V.O.P.NO.361 / 2023

BETWEEN:
KUKKALA SURIBABU
AND ANOTHER **....PETITIONERS**
AND
NATIONAL INSURANCE CO.,LTD.,AND 2 OTHERS
....RESPONDENTS

R-2: Jagan Travels rep. by its Proprietor K.Ramachandra Reddy, Owner of the Bus bearing reg.No. NL 07 B 0631, R/o.D.No. 21/70-1, Near Seven Road, Circle, Gangapeta, Kadapa, Andhra Pradesh - 516001-Kadapa DMC

The 2nd respondent mentioned above may take notice that the above O.P. filed by the petitioners claiming compensation under M.V.Act, is posted to **10-09-2024** for service of notice to the said 2nd respondent by way of paper publication and hence to the said 2nd respondent by way of paper publication and hence the 2nd respondent may take notice that he has to attend the Court at **10:30** A.M.on **10-09-2024** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

C.RAMA KRISHNA
Advocate for the Petitioner
Rajamahendravaram,
Dt.17-08-2024.

IN THE COURT OF THE HONORABLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P.NO. 38 /2024

Raju Venkata Subba Reddy S/o Late Raju Venkata Reddy, Hindu, aged about 57 years, Aadhar No.3539 1951 6859, Brick Business, residing at D.No.39/201, Pakkirpalli, Chinnachowk, Sankara puram, Kadapa City and District. **...Petitioner/Debtor**

Vs

1. Y. Narayana Reddy, Father's name not known, Hindu, aged about 50 years, Aadhar Number not known, Proprietor, YNR Brick Factory, resident of nearby D.No.12/243, Bhavani Nagar, Opposite to Andhra Pragathi Grameena Bank, Chennur Town and Mandal, Kadapa District.
2. Avula Subba Rayudu, father's name not known, Hindu, aged about 60 years, Aadhar Number not known, Proprietor, ASR Brick Factory, resident of H.No.486, Patameedhipalli, Near Chennur New Toll Gate, Chennur Mandal, Kadapa District.
3. Thavva Bala Konda Reddy S/o Subbi Reddy, Hindu, aged about 62 years, Aadhar Number not known, Proprietor, TBR Brick Factory, resident of Chennamukkapalli Village, Chennur Mandal, Kadapa District.
4. Thavva Obul Reddy S/o Bala Obul Reddy, Hindu, aged about 50 years, Aadhar Number not known, Proprietor, TOR Brick Factory, resident of Chennamukkapalli Village, Chennur Mandal, Kadapa District.
5. Gangireddy Chenna Reddy, Father's name not known, Hindu, aged about 30 years, Aadhar Number not known, Proprietor, GPR Brick Factory, Chennamukkapalli Village, Chennur Mandal, Kadapa District.
6. Palagiri Ramana Reddy S/o P. Krishna Reddy, Hindu, aged about 44 years, Aadhar Number not known, Proprietor, PRR Brick Factory, resident of AOR Colony, Yellamma Gudi, Chennur Town and Mandal, Kadapa District.
7. Y. Subbi Reddy, Father's name not known, Hindu, aged about 55 years, Aadhar Number not known, business, residing at D.No.39/655-24, Venkata Sai Nagar, Near Subbi Reddy College, Kadapa City and District.
8. Chowdaiah, Father's name not known, Hindu, aged about 45 years, Aadhar Number not known, business, residing near Brick Factory, Sree Nagar Colony – 4, Kadapa City and District.
9. Konnepati Gangadhar S/o K. Vengaiah, Hindu, aged about 44 years, Aadhar Number not known, business, residing at Pakkirpalli, Kadapa City and District.
10. S. Sai Baba, Father's name not known, Hindu, aged about 45 years, Aadhar Number not known, Proprietor, S.S.B. Brick Factory, Chinnamachupalli Village, Chennur Mandal, Kadapa District.
11. Lakshmi Narayana S/o Karreppa, Hindu, aged about 45 years, Aadhar Number not known, Proprietor, KSR Brick Factory, Mutharasupalli, Kadapa City and District.

...Respondents/Creditors

NOTICE

పై ఐ.పి.దావా నందు రాజశ్రీ కోర్టు వారి ఆదేశం మేరకు ప్రతివాదులు అయిన మీరు హాజరగుటకు మీ ఆక్షేపణలు తెలియజేయుటకు 30.08.2024వ తేదీన వాయిదా యుంటూయున్నది. కావున మీరు 30.08.2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై రాజశ్రీ కోర్టు నందు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order of the Court//

T. MOHAN KRISHNA,
DUGGARAJU ARAVIND,
Y. KISHORE
Advocates, KADAPA.